ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక

ప్రధాని రేసులో ఉంటే
మద్దతిస్తాం
ప్రతిపక్షం ఆఫర్ ఇచ్చింది
కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు

2లో..

సంపుటి: 2 | సంచిక: 158 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 16 సెప్టెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

మొన్నటిది సెమీ ఫైనలే..
ఫైనల్స్ ముందున్నాయి

టీపీసీసీగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతల స్వీకరణ

కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.. కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం): మావాళ్లు ఎవరి జోలికి పోరు.. వాళ్ల జోలికి ఎవరైనా వస్తే మాత్రం అస్సలు ఊరుకోరు.. అంటూ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ కొత్త అధ్యక్షుడిగా.. ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్.. ఆదివారం (సెప్టెంబర్ 15న) రోజు గాంధీ భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. దగ్గరుండి మహేష్ కుమార్ గౌడ్‌కు టీపీసీసీ బాధ్యతలు అప్పగించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ కుమార్ సౌమ్యుడు అని అనుకోవద్దని.. ఆయన వెనుక తానుంటానంటూ రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు.. తెలంగాణలో పదేళ్ల తర్వాత వచ్చిన ఇందిరమ్మ రాజ్యంలో వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపించినట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే రైతు రుణమాఫీ పూర్తి చేశామన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను నమ్మే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారని చెప్పుకొచ్చారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచినట్లు రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. రూ.2 లక్షల మేర

..మిగతా 2లో

సెప్టెంబర్ 17 మరో స్వాతంత్ర పోరాటమే

కాంగ్రెస్ నిర్వహించేది.. ప్రజావంచన దినోత్సవం

అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట.. లేనప్పుడు మరో మాట

పరేడ్ గ్రౌండ్స్‌లో ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం): సెప్టెంబర్ 17న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవం ఎందుకు నిర్వహించడం లేదో సమాధానం చెప్పాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం' పేరుతో ఆ పార్టీ తెలంగాణ ప్రజలను వంచిస్తోందన్నారు. 50 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించినందున 'తెలంగాణ ప్రజా వంచన దినోత్సవాన్ని' నిర్వహించుకోవాలని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలను రాచిరంపాన పెట్టిన రజకార్ల పార్టీ వారసులకు కాంగ్రెస్ వత్తాసు పలకడం సిగ్గు చేటన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాల నేపథ్యంలో సికింద్రాబాద్ లోని పరేడ్ మైదానంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ తోపాటు పలువురు నేతలతో కలిసి ఫోటో ఎగ్జిబిషన్ ను బండి సంజయ్ తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై నిప్పులు చెరిగారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహించాలని మాట ఇచ్చిన తరువాత వరుసగా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని బండి సంజయ్ తెలిపారు. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా మోడీ ఆదేశాలు, అమిత్ షా సూచనల మేరకు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ భాగమై ఈ ఉత్సవాలు నిర్వహిస్తోందని అన్నారు. అందులో భాగంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. ఫోటో ఎగ్జిబిషన్ ను చూడగానే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణకు విముక్తి కోసం చేసిన పోరాటాలు, సమర యోధుల త్యాగాలను కళ్లకు కట్టినట్లుగా చూపారని బండి సంజయ్ పేర్కొన్నారు. తెలంగాణ విమోచన కోసం జరిగిన పోరాటాల చరిత్రను 75 ఏళ్లపాటు తొక్కిపెట్టేందుకు ప్రయత్నించారని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. ఎన్నో ఏళ్లపాటు తెలంగాణ విమోచన దినోత్సవం జరపాలని యువకులు జాతీయ జెండాలు పట్టుకుని ఉద్యమించారు. లాఠీదెబ్బలు తిన్నారన్నారు. ఎందుకంటే నాడు తెలంగాణ విమోచనం కోసం

..మిగతా 2లో

అవును నేను తాటి చెట్టంతా ఎదిగాను
నేను నిన్ను లిల్లీపుట్టంతా లేవు అనలేనా!

రేవంత్‌కు హరీశ్‌రావు కౌంటర్

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. తన ఎత్తుపై పరుష పదజాలంతో మాట్లాడిన రేవంత్‌పై హరీశ్‌రావు విరుచుకుపడ్డారు. నేను తాటి చెట్టంతా ఎదిగాను.. నీవు వెంపలి చెట్టంతా కూడా

..మిగతా 2లో

మంత్రి శ్రీధర్‌బాబును ఆ అవార్డుకు నామినేట్ చేస్తున్నా

నాతో మీరు కూడా జత కట్టండి
కేటీఆర్ సెటైరికల్ ట్వీట్

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం): ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ వ్యవహారం తెలంగాణలో హాట్ టాఫిక్‌గా మారింది. గాంధీకి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా ప్రభుత్వం పదవి కట్టబెట్టడంతో ఈ వివాదం మ్నొదలైంది. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేకు ఇవ్వాల్సిన ఎమ్మెల్యే పదవి పార్టీ మారిన వారికి ఎలా ఇస్తారంటూ బీఆర్ఎస్ శ్రేణులు ప్రశ్నిస్తుండగా.. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని గాంధీ చెప్పటంతో వివాదం మరింత ముదిరింది. బీఆర్ఎస్‌లోనే ఉంటే పార్టీ కండువా కప్పుకోవాలని కౌశిక్ రెడ్డి సవాల్ విసరటం.. ప్రతిగా గాంధీ అనుచురులతో కలిసి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లటం ఉద్రిక్తతలకు దారి తీసింది. గాంధీపై అటెంప్ట్ టు మర్డర్ కేసు కూడా

..మిగతా 2లో

మంగళవారం అర్ధరాత్రి
2 గంటల వరకు మెట్రో రైళ్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం): గణేష్ నిమజ్జనం శోభాయాత్రలకు హైదరాబాద్ నగరం అంగరంగ వైభవంగా ముస్తాబవుతోంది. ఎల్లుండి మంగళవారం రోజు జరిగే వినాయక నిమజ్జనం, శోభాయాత్ర వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ఏర్పాట్లు చేస్తోంది. గణేశ్ నిమజ్జనం దృష్ట్యా హైదరాబాద్ మెట్రో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ నెల 17న అర్ధరాత్రి 2 గంటల వరకు మెట్రో రైళ్లు నడుస్తాయని హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ ఆదివారం వెల్లడించింది. హైదరాబాద్ నగరంలోని చివరి స్టేషన్ ల నుంచి రాత్రి ఒంటిగంటకు చివరి రైలు బయలుదేరుతుందని వెల్లడించింది.. నిమజ్జనం ముగిసే వరకు అవసరాన్ని బట్టి అదనపు రైళ్లు నడుపుతామని పేర్కొంది. కాగా.. ఖైరతాబాద్ గణపతి దర్శనానికి

..మిగతా 2లో

గిరిజనులు, దళితుల అభివృద్ధే తొలి ప్రాధాన్యం

అందుకే అనేక పథకాలు: ప్రధాని

ఆరు వందేభారత్ రైళ్లను ప్రారంభించిన మోదీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం): గిరిజనులు, దళితులు, పేదలు, మహిళలు, యువకుల అభివృద్ధికి కేంద్రం ప్రాధాన్యం ఇస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. వారికి ప్రయోజనం చేకూర్చేందుకు అనేక పథకాలు ప్రారంభించామని అన్నారు. అభివృద్ధిలో వెనుకబడిన ఝార్ఖండ్ కూడా ఈ ప్రాజెక్టుల ప్రారంభంతో వేగంగా వృద్ధి చెందుతుందని చెప్పుకొచ్చారు. రాంచీలో ఆరు వందేభారత్ రైళ్లను వర్చువల్‌గా జెండా ఊపి ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. "ఝార్ఖండ్ అభివృద్ధిలో వెనుకబడి ఉంది. ప్రస్తుతం అనేక ప్రాజెక్టులు ఇక్కడకు వచ్చాయి. గిరిజనులు, దళితులు, పేదలు, యువత, మహిళలు అభివృద్ధికే కేంద్రం తొలి ప్రాధాన్యం ఇస్తుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల రాంచీ నుంచి విమానంలో టాటానగర్ రాలేకపోయాను. విమానం టేకాఫ్‌కు కుదరలేదు. టాటానగర్ చేరుకోలేకపోయినందుకు ప్రజలకు క్షమాపణలు కోరుతున్నా. రైల్వే,

..మిగతా 2లో

దేవరకద్ర ఎమ్మెల్యే తండ్రి స్వర్గీయ తండ్రి
కృష్ణారెడ్డికి నివాళులర్పించిన సీఎం రేవంత్

ఎమ్మెల్యే జిఎంఆర్ స్వగ్రామం గ్రామం దమగ్నాపూర్ లో జి కృష్ణారెడ్డి దశదిన వేడుకలకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

దేవరకద్ర, సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం) దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్ రెడ్డి తండ్రి స్వర్గీయ జి. కృష్ణారెడ్డి దశదిన కర్మ కార్యక్రమానికి సీఎం ఏ రేవంత్ రెడ్డి విచ్చేసి స్వర్గీయ కృష్ణా రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలు ఘటించారు. ఆదివారం దేవరకద్ర నియోజకవర్గం లోని ఎమ్మెల్యే ఓ గ్రామం దమగ్నాపూర్ లో జరిగిన స్వర్గీయ జీ కృష్ణారెడ్డి దశదిన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని నివాకులర్పించి,

..మిగతా 2లో

దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ తండ్రి స్వర్గీయ కృష్ణారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలు కట్టిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులు, ఎమ్మెల్యేలు

మొన్నటిది సెమీ ఫైనలే.. ఫైనల్స్ ముందున్నాయి

మొదటి పేజీ తరువాయి...

రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చామని.. ఇచ్చిన మాట మేరకు చేసి చూపించామన్నారు. ఇక.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చినప్పటికీ పదేళ్ల పాటు కాంగ్రెస్ అధికారంలోకి రాలేకపోయిందని.. అందుకు రకరకాల కారణాలున్నాయని రేవంత్ రెడ్డి వివరించారు. అయితే.. తాను టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. 38 నెలలు ప్రజల తరపున నిత్యం పోరాటం చేశానన్నారు. ఇప్పటికి కూడా తాను కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటానని వివరించారు. మొన్న జరిగింది సెమీ ఫైనల్స్ మాత్రమేనని.. 2029లో ఫైనల్స్ ఉన్నాయన్నారు. మోదీని ఓడించి.. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసినప్పుడే ఫైనల్స్ గెలిచినట్టని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగానే.. పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య వివాదంపై తనదైన శైలిలో కామెంట్లు చేశారు రేవంత్ రెడ్డి. తమ కార్యకర్తలు సాధారణంగా.. ఎవరి జోలికి వెళ్లరని.. ఒకవేళ తమ జోరికి ఎవరైన వస్తే మాత్రం అస్సలే వదిలిపెట్టరంటూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. రా.. చూసుకుందామని కౌశిక్ రెడ్డి ఎందుకు సవాల్ విసిరారని రేవంత్ ప్రశ్నించారు. రమ్మంటారు.. వచ్చి వీపు పగలగొడితే కొట్టారంటూ గొడవ చేస్తారంటూ సైటైర్లు విసిరారు రేవంత్ రెడ్డి. మరోవైపు.. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని

వరంగల్ డిక్లరేషన్‌లో అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆరోజు ఇచ్చిన మాట మేరకు.. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల మేర రుణమాఫీ పూర్తి చేశామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ మాట ఇస్తే.. అది తప్పక జరిగి తీరుతుందన్న నమ్మకాన్ని మరోసారి నిరూపించామని తెలిపారు. మరి.. రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తామని బీఆర్ఎస్ నాయకులు సవాల్ విసిరారని.. ఇప్పుడు రాజీనామా చేయకుండా ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు. రుణమాఫీ అయిన రైతుల వివరాలు హరీష్ రావుకు పంపిస్తామన్నారు. మరోవైపు.. ట్రిపుల్ఆర్ కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిశామని.. త్వరలోనే రీజినల్ రింగ్ రోడ్డు రాబోతోందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

మంత్రి శ్రీధర్‌బాబును ఆ అవార్డుకు నామినేట్ చేస్తున్నా

మొదటి పేజీ తరువాయి...

నమోదైంది. ఈ వ్యవహారం అనంతరం కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో ఫైరవుతున్నారు. ఒకే పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు పంచాయతీ పెట్టుకొని తమపై లేనిపోని నిందలు వేస్తున్నారని మండిపడుతున్నారు. తాజాగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కూడా ఇదే అంశాన్ని తెరపైకి తెచ్చారు. ఇద్దరు గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు కొట్టుకొని.. కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. వాళ్లకు వాళ్లకు మధ్య మనస్పర్థలు ఉంచుకొని.. కాంగ్రెస్ పార్టీపై నెపంమోపి ప్రభుత్వంపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారని మండిపడ్డారు. శ్రీధర్ బాబు కామెంట్లపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా సెటైర్లు వేశారు. సిగ్గులేకుండా ఇంత నీతిమాలిన రాజకీయం ఎందుకని ప్రశ్నించారు. తమ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇళ్ల చుట్టు తిరిగి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పిందెవరి నిలదీశారు. 'అతి తెలివి మంత్రి గారు.. మీ లాజిక్ ప్రకారం మీ చిట్టినాయుడు కూడా ఇంకా టీడీపీలోనే ఉన్నాడా లేక కాంగ్రెస్‌లో ఉన్నాడా? సరే మీ మాటే నిజం అనుకుందాం ఒక్క నిమిషం కోసం. మరి మా %దీ=ా% ఎమ్మెల్యేల ఇళ్ల చుట్టు తిరిగి వారికీ కాంగ్రెస్ కండువాలు కప్పిన సన్నాసి ఎవడు ? సిగ్గులేకుండా ఇంత నీతిమాలిన రాజకీయం ఎందుకు ? అసలు చేర్చుకోవడం ఎందుకు, ఆ తర్వాత పదవులు పోతాయి అన్న భయంతో ఈ నాటకాలు ఎందుకు ? మీరు ప్రలోభపెట్టి చేర్చుకున్న వాళ్ళను మా వాళ్ళు అని చెప్పుకోలేని మీ బాధను చూస్తే జాలి కలుగుతోంది. మీరు మీ అతితెలివితో హైకోర్టును మోసం చేద్దాం అనుకుంటున్నారు కానీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అని కేటీఆర్ ట్వీట్ చేశారు. శ్రీధర్ బాబు మాట్లాడిన వీడియో క్లిప్పింగ్ ట్విట్టర్ హ్యాండిల్‌లో షేర్ చేసిన కేటీఆర్.. 'శ్రీధర్‌బాబును సపోర్టింగ్ రోల్‌లో ఉత్తమ నటుడిగా నామినేట్ చేస్తున్నాను. భాస్కర్ అవార్డు కోసం.. దయచేసి అతని విజయాన్ని కాంక్షిస్తూ నాతో చేరండి' అంటూ కామెంట్ పెట్టారు. ఈ ట్వీట్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు రకరకాలుగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నాయి.

ప్రధాని రేసులో ఉంటే మద్దతిస్తాం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 (ప్రభాత ఉదయం): కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ప్రధానిగా రేసులో నిలిస్తే మద్దతు ఇస్తామంటూ ప్రతిపక్షం ఆఫర్ ఇచ్చిందని.. అయితే, తాను ఆ ఆఫర్‌ని తిరస్కరించానన్నారు. ప్రధానిమంత్రి కావడం తన ఆశయం కాదని చెప్పానన్నారు. నాగ్‌పూర్‌లో జరిగిన జర్నలిస్టుల అవార్డుల కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఓ సంఘటన గుర్తుందని.. తాను ఎవరి పేరు చెప్పడం లేదన్నారు. మీకు ప్రధానమంత్రి కావాలని అనుకుంటే మద్దతిస్తామని చెప్పారన్నారు. తనకు మీరు నాకు ఎందుకు మద్దతు ఇవ్వాలి ? నేను ఎందుకు మీ మద్దతు తీసుకోవాలని ప్రశ్నించానన్నారు. పీఎం కావడం తన జీవితాశయం కాదని.. విశ్వాసానికి.. తన సంస్థకు విధేయుడినన్నారు. ఈ విషయంలో తాను రాజీపడనన్నారు. పదవి కంటే విశ్వాసం చాలా ముఖ్యమైందని గడ్కరీ అభిప్రాయపడ్డారు. రాజకీయాలతో పాటు జర్నలిజంలోనూ నైతిక విలువలు పాటించాలని గడ్కరీ సూచించారు. కమ్యూనిస్ట్ నేత ఏబీ బర్ధన్ ఆర్ఎస్ఎస్ వ్యతిరేకి అయినా.. ఆయనను గౌరవించాలని గడ్కరీ సూచించారు. నాగ్‌పూర్-విదర్భ ప్రాంతానికి చెందిన కీలక రాజకీయ నేతల్లో ఆయన ఒకరన్నారు. నిజాయితీ గల ప్రతిపక్షాన్ని గౌరవించాలని.. ఓ సీపీఐ నేతకు ఇదే విషయాన్ని చెప్పినట్లు గడ్కరీ తెలిపారు. నిజాయితీ లేని వ్యక్తికి గౌరవం అక్కర్లేదన్నారు. కామ్రేడ్ బర్ధన్ తన సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని, ప్రస్తుతం రాజకీయాలతో పాటు జర్నలిజంలో అలాంటి వ్యక్తులు లేరని గడ్కరీ పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక, శాసనసభ, మీడియా అనే నాలుగు స్తంభాలు నిజాయితీగా నడిచిన సమయంలోనే ప్రజాస్వామ్యం విజయం సాధిస్తుందని అభిప్రాయపడ్డారు.

సెప్టెంబర్ 17 మరో స్వాతంత్ర పోరాటమే

మొదటి పేజీ తరువాయి...

జరిగిన పోరాటాలు మామూలు విషయం కాదు. రజాకార్ల పాలనలో దారుణాలు అన్నీ ఇన్నీ కావు, బైరాన్ పల్లి, గుండ్రాంపల్లి, పరకాల, వెయ్యి ఊడల మర్రి సంఘటనలు ఇంకా కళ్ల ముందు మెదులుతున్నాయని అన్నారు. నగ్నంగా మహిళలను బతుకమ్మ ఆడించిన దురాగతాలు మరవలేమని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనపై కొమరం భీం, చాకలి ఐలమ్మ, స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావు, కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటాలను, హిందూ మహాసభ, ఆర్య సమాజ్ పోరాటాలను గుర్తుచేసేందుకు, రాబోయే తరాలకు ఈ చరిత్రను అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ విమోచన దినోత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాలు జరిపే అర్హత బీజేపీకి లేదన్న కాంగ్రెస్ వ్యాఖ్యలపై బండి సంజయ్ స్పందించారు. మరి కాంగ్రెస్ కు మాత్రమే ఆ అర్హత ఉంటే ఇప్పటి వరకు తెలంగాణ విమోచన దినోత్సవాలను ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 50 ఏళ్లపాటు రాష్ట్రాన్ని పాలించారు కదా మరి నాటి నుండి ఎందుకు నిర్వహించలేదన్నారు. నాటి తెలంగాణ పోరాట యోధులను ఎందుకు స్మరించలేదు. తెలంగాణ విమోచనం కోసం ఆపరేషన్ పోలో నిర్వహించిన సర్దార్ పటేల్ ను ఎన్నడైనా స్మరించిందా అని దుయ్యబట్టారు. తెలంగాణ విమోచన దినోత్సవాలపై అధికారంలో లేనప్పుడు ఒకమాట, వచ్చాక మరోమాట ఇదీ కాంగ్రెస్, బీఆర్ఎస్ ల తీరు అని మండిపడ్డారు. ఒక పార్టీ ఏమో 'సెప్టెంబర్ 17న సమైక్యత దినోత్సవం' అంటది.. ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ 'ప్రజాపాలనా దినోత్సవం' నిర్వహిస్తుందట. మరి దాదాపు 50 ఏళ్లు రాష్ట్రాన్ని ఏలారు కదా ఇన్నాళ్లు మీరు చేసింది ప్రజా వంచనా ప్రజా వంచన దినోత్సవంగా నిర్వహించుకోండని అన్నారు.

గిరిజనులు, దళితుల అభివృద్ధే తొలి ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి...

ఇతర ప్రాజెక్టుల వల్ల తూర్పు ప్రాంతంలో పరిశ్రమలు, పర్యటకం పెరుగుతుంది. ఝార్ఖండ్ అభివృద్ధికి కేంద్రం పెట్టుబడులను పెంచింది. ఈ ఏడాది ఝార్ఖండ్‌కు రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.7,000 కోట్లు కేటాయించింది. గడిచిన 10 ఏళ్ల బడ్జెట్ తో పోల్చితే ఇది 16 రెట్లు ఎక్కువ. రైల్వే నెట్‌వర్క్‌లో 100 శాతం విద్యుదీకరణ సాధించిన రాష్ట్రాల జాబితాలో ఝార్ఖండ్ చేరింది" అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. పలు మార్గాల్లో ప్రయాణించే ఆరు వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ రాంచీలో వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. రూ.660 కోట్ల విలువైన వివిధ రైల్వే ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేసి, జాతికి అంకితం చేశారు. అలాగే ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన- గ్రామీణ్ కింద 32,000 మంది లబ్దిదారులకు వర్చువల్‌గా మంజూరు లేఖలను అందించారు. ఈ క్రమంలో పేదలకు పక్కా ఇళ్లు నిర్మాణానికి మొదటి విడతగా రూ.32 కోట్లను విడుదల చేశారు. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన కింద ఝార్ఖండ్‌కు 1,13,400 ఇళ్లను కేంద్రం కేటాయించింది.

బీజేపీ సభ- ఆ 9 సీట్లే లక్ష్యం

ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా తన ఛాపర్ టేకాఫ్ కాకపోవడం వల్ల ప్రధాని మోదీ రాంచీ విమానాశ్రయం నుంచి జంషెడ్ పుర్‌లోని గోపాల్ మైదాన్ కు రోడ్డు మార్గంలో వెళ్లారు. గోపాల్ మైదాన్‌లో జరగనున్న బీజేపీ సభలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. ఈ ఏడాది చివర్లో ఝార్ఖండ్‌లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధాని మోదీ పర్యటనకు రాజకీయ ప్రాధాన్యం నెలకొంది. కొల్హన్ ప్రాంతంలో 9 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా, 2019 శాసనసభ ఎన్నికల్లో బీజేపీ ఒక్క సీటు కూడా గెలవలేదు. అయితే ఇటీవలే కొల్హన్ ప్రాంతానికి చెందిన ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి చంపై సోరెన్ బీజేపీలో చేరారు. ఆయన ఛరిష్మాతో ఈ సారి జరిగే ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలని బీజేపీ భావిస్తోంది.

అవును నేను తాటి చెట్టంతా ఎదిగాను నేను నిన్ను లిల్లీపుట్టంతా లేవు అనలేనా!

మొదటి పేజీ తరువాయి...

ఎదగలేదు కదా..? అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు చురకలంటించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు రెండు రకాల వరదలతో ఇబ్బంది పడుతున్నారు. ఒకటి ప్రకృతి వైపరీత్యం కారణంగా అకాల వర్షాలతో వచ్చిన వరదలు, రెండోది ముఖ్యమంత్రిగారి అబద్దాల వరద. ప్రకృతి వైపరీత్యాలతో వచ్చిన బురదను కడుక్కోవచ్చు. కానీ రేవంత్ రెడ్డి అబద్ధాలు మాత్రం మోరీలా కంపును మించి పోయాయి. ఇవాళ నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు.

మొన్న ఏడ్చినంత పని చేశావు..

మొన్న రేవంత్ రెడ్డి ఎక్కడో మాట్లాడుతూ.. నాకు కాకున్నా నా కుర్చీకి అయినా మర్యాద ఇవ్వండంటూ ఏడ్చినంత పని చేసిండు. మరి ఆ మర్యాద దక్కాలంటే మర్యాదగా వ్యవహరించాలి. భాష, వ్యవహార శైలి, నడవడిక మర్యాదగా ఉండాలి. అప్పుడు మార్యాద లభిస్తుంది. నోరు తెరిస్తే బూతులు, అబద్దాలు మాట్లాడితే మర్యాద ఎలా వస్తది. గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్ష బాధ్యతు చేపట్టే సందర్భంగా ఎన్నో అబద్దాలు మాట్లాడారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

ఎంత తిట్టినా.. ఎంత మాట్లాడినా నా అంత ఎత్తు పెరగలేవు..

నా గురించి ఏం మాట్లాడారో చూశారు మీరంతా. తాటిచెట్టంతా పెరిగావు.. దూడకున్నంత మెదడు లేదంటు.. సన్నాసి.. ఏడా దాక్కున్నావు అని నన్ను ఉద్దేశించి మాట్లాడిండు. కానీ నాకు అలా మాట్లాడానికి మర్యాద, సంస్కారం అడ్డు వస్తున్నాయి. నీవు లిల్లీపూట్ అంత లేవు అని అనలేనా..? నేను నిన్ను సన్నాసి అనడం పెద్ద కష్టమైనా పనా..? నా ఎత్తు గురించి దుర్భషలాడుతున్నావు అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డితో ఎంపీ డీకే అరుణ

వక్ఫ్ సవరణలపై తప్పుడు ప్రచారం మానుకోవాలి

ఎంపీ డీకే అరుణ

కొత్తకోట, సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం) వక్ఫ్ సవరణలపై తప్పుడు ప్రచారం మానుకోవాలని బీజేపీ మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికే అరుణ హితవు పలికారు. ఆదివారం కొత్తకోటలో ని మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీకే అరుణ మాట్లాడుతూ... నిరుపేద ముస్లిం లకు న్యాయం చేసేందుకే వక్ఫ్ బోర్డు లో సవరణలు చేయడానికి కేంద్రం పూనుకున్నదని,వక్ఫ్ బోర్డు భూ భాధితులు, అన్నివర్గాల అభిప్రాయాలూ తెలుసుకునేందుకే జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటయింది ఆమె తెలిపారు. దేశం లోని అన్ని వర్గాల జాయింట్ పార్లమెంట్ కమిటీ అన్ని వర్గాల వాదనలు వింటోందని, ఇక్కడి నుంచి కూడ మీ అభిప్రాయాలను జేపీసీ కి తెలపవచ్చన్నారు.అలాంటి వారికోసం జేపీసీ కోసం ప్రత్యేకంగా ఈమెయిల్ క్రియేట్ చేసిందని దాని ద్వారా కూడా మీ అభిప్రాయాలు చెప్పొచ్చన్నారు. ఈ నెలాఖరున తెలంగాణకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ వస్తుందని, మీరు పంపే రిప్రెసెంటేషన్ లోని సమస్య తీవ్రతను బట్టి జేపీసీ మీ అభిప్రాయాలూ తెలుసుకుంటుందని ఆమె తెలిపారు.వక్ఫ్ బోర్డు సవరణల పై కొందరు ముస్లిం ల భూములు లాక్కుంటారు, క్రిస్థాన్ లు లాక్కుంటారు అని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారనీ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రచారం లో ఎలాంటి వాస్తవం లేదని,వక్ఫ్ బోర్డు ఏర్పాటు ఉద్దేశం క్షేత్ర స్థాయిలో నేరవేరడం లేదన్నారు.బిజెపిని మతతత్వ పార్టీ గా ముద్ర వేసి కొందరు లబ్ది పొందాలని చూస్తున్నారని, అలాంటి వారి కుయుక్తులు నడవవు అన్నారు. వక్ఫ్ భూ బాధితుల్లో ముస్లింలు, హిందువులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఉన్నారని ఆమె తెలిపారు. ఇప్పుడున్న వక్ఫ్ చట్టం ద్వారా ఏ ఒక్క నిరుపేద ముస్లిం లకు లాభం జరగడం లేదని అందుకోసమే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణల కోసం బిల్లు తెస్తున్నదని వివరించారు.ఈ సమావేశంలో బీజేపీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కొమ్ముభరత్ భూషణ్,కాన్సిలర్ నారాయణమ్మ వెంకట్ రెడ్డి, నాయకులు రాజవర్ధన్ రెడ్డి,దాబా శ్రీనివాస్ రెడ్డి,కోటీశ్వర్ రెడ్డి,మాధవరెడ్డి,డాక్టర్ హరిన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,బాలు, బాలస్వామి, రాఘవేంద్రగౌడ్, కొమ్ము సురేష్,తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం అర్ధరాత్రి 2 గంటల వరకు మెట్రో రైళ్లు

మొదటి పేజీ తరువాయి...

భక్తులు పోటెత్తడంతో మెట్రో స్టేషన్‌లు కిటకిటలాడుతున్నాయి. నిన్న ఒక్క రోజే ఖైరతాబాద్ మెట్రో స్టేషన్‌ను 94వేల మంది ప్రయాణికులు వినియోగించుకున్నట్లు హైదరాబాద్ మెట్రో సంస్థ వెల్లడించింది. ఖైరతాబాద్ మహాగణపతికి భక్తుల తాకిడి భారీగా పెరిగింది. ఆదివారం కావడం, నిమజ్జనం దగ్గర పడటంతో బడా గణేషుని దర్శించుకునేందుకు సిటీతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. దీంతో ఇవాళ అర్ధరాత్రి వరకు దర్శనాలు ఉండే అవకాశం కనిపిస్తోంది. దీంతో ఇవాళ కూడా మెట్రో స్టేషన్లు రద్దీగా కనిపిస్తున్నాయి.

సామాన్యులకు సిబిఐ నుండి ఫోన్లు ఆందోళనలో జనం

మక్తల్, సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం) మీ వాళ్ళు ఆపదలో ఉన్నారు పోలీస్ కస్టడీలో ఉన్నారు మాదకద్రవ్యాల్లో పట్టుబడ్డారు, కిడ్నాప్ గ్యాంగ్ లో ఉన్నారు, గ్యాంగ్ రేప్ లో కేసు నమోదు అయింది, ఎంక్వయిరీ జరుగుతుంది అంటు గత వారం రోజులుగా పోన్లు వస్తున్నాయి దీంతో వారి మాటలను నమ్మే లక్షల రూపాయలు పోగోట్టుకున్న వాళ్ళు కేసులు ఉండగా మరికొందరు భయపడిన సంఘటనలు ఉండగా మరికొందరు తెలివిగా వాళ్లని బోల్తా కొట్టించిన సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి,మక్తల్ పరిసరాల గ్రామాల్లో పట్టణంల్లో గత కొన్ని రోజుల్లో నుండి సిబిఐ పేరుతో ఉన్నత అధికార్ల డి పి ఫోన్లు వస్తున్నాయి. ఉన్నత స్థాయి అధికార్ల నుండి ఫోన్లు రావడం ఏంటి అని కోంత మంది పరేషాన్లో ఉన్నారు. పరిజ్ఞానం లేనివారు సిబిఐ అనగానే భయపడుతున్నారు, మరికోందరు సైబర్ గాళ్ళనేబోల్తాకోట్టించి వారినే నోరుమూహి స్తున్నారు. పోలీసులు అందుబాటులో ఉన్నవారిని అలర్ట్ చేయడం. ఇలా వచ్చిన నంబరు ఎక్కడ నుండి వచ్చిందని గూగుల్ లో సెర్చ్ చేస్తే పాకిస్తాన్. ఆఫ్రికా దేశాల పేరైలు వస్తున్నట్టుగా గూగుల్లో చూపిస్తుంది. నీ కూతురు త్రిబుల్ రైడింగ్ లో పట్టుబడింది కేసు బుక్కైవుతుంది. ఓ కిరాణం దుకాణం యజమానికి. నీ కొడుకు మాదక ద్రవాళ్ళు పట్టుపడ్డాడని ఓ ట్రైలర్కు నీ పేరున విదేశాలకు మానక ద్రవ్యాలు పార్సల్ అయ్యేవి అవి పట్టుబడ్డాయని యువకులకు. మీకు రుణమాఫీతో కోటి రూపాయల వ్యాపారం లోన్ ఉందని అది డిఫాల్ట్ ఏంది నీపై దాడి చేయడానికి సిబిఐ వాళు వస్తున్నారని. ఇలా సిబిఐ అంటూ గత వారం రోజుల నుండిగా మక్తల్ పట్టణంలో ఫోన్లు వస్తున్నాయి.మక్తల్ పట్టణానికి నాల్గు కిలోమీటర్ల దూరంలో ఒక పల్లెటూరు చెందిన బిటెక్ చదివిన యువకునికి ఇలాగే ఫోన్లు రాగా తన కెరియర్ దెబ్బతింటుందని దాదాపు రెండు లక్షల రూపాయలు వారు చెప్పిన అకౌంట్కు ట్రాన్స్ఫర్ చేసి తీరా విషయం తేలుసుకుని మోసపోయాన సంఘటన వేలుగులోకి వచ్చాయి. ఇంకా వెలుగులోని సంఘటనలు చాలా ఉన్నాయని సైబర్ నేరాలపై ప్రజలు మోసపోతున్నామని జనం చర్చించు కుంటున్నారు, దీనిపై పోలీసులు ఎలా చర్యలు తీసుకుంటారో అని వేచి చూస్తున్నారు

దేవరకద్ర ఎమ్మెల్యే తండ్రి స్వర్గీయ తండ్రి కృష్ణారెడ్డికి నివాళులర్పించిన సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి...

జియంఆర్‌ను వారి కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ ను పరామర్శించిన వారిలో ప్రభుత్వ ప్రధాన సలహాదారు నరేందర్ రెడ్డి , ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి , ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , నాగర్ కర్నూల్ ఎంపీ శ్రీ. మల్లురవి , మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు అనిరుద్ రెడ్డి, శంకర్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి , మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి , నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి , అచ్చం పేట్ ఎమ్మెల్యే వంశీ కృష్ణ , వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి , కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ,ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చంద్ రెడ్డి , మాజీ జడ్పీ చైర్ పర్సన్, గద్వాల జిల్లా కాంగ్రెస్ నాయకురాలు సరితా తిరుపతయ్య , మక్తల్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జిఎంఆర్‌ను పరామర్శిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

జిఎంఆర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

రూ.2.20 లక్షలకు వేలం పాటలో
లడ్డుని దక్కించుకున్న సంకూరి జయప్రకాష్

రూ.5.11 లక్షలకు లడ్డుని దక్కించుకున్న స్థానిక వ్యాపారవేత అభిమన్యు బారిక్..
రూ.1.90 లక్షలకు తోకల అక్షిత్ రెడ్డి దక్కించుకున్నారు..
రూ.1.30 లక్షలకు లడ్డూను వేలం పాటలో గౌతమ్ రెడ్డి కైవసం..
రూ.3.05 లక్షలకు వేలంపాటలో లక్ష్మీగూడ రజక సంఘం కైవసం..
రూ.85 వేలకు ఆడికే కౌశిక్ పోటీపడి సొంతం చేసుకున్నాడు..
ఉత్కంఠగా వేలం పాటలు..పోటీపడి దక్కించుకున్న భక్తులు

రాజేంద్రనగర్ సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం) ఆవిఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడి ప్రసాదం అంటే భక్తులకు పరమ పవిత్రం.ఆ లడ్డూ తింటే వినాయకుడి కరుణ కటాక్షాలు లభిస్తాయని నమ్మకం.అందుకే నవరాత్రులపాటు పూజలందుకున్న గణేశుడి చేతిలోని లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు పోటీ పడుతారు. నిమజ్జనం రోజు వేలం పాడి మరి చేజిక్కించుకుంటారు.ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా పలువురు భక్తులు వేలం పాటలో లడ్డూను దక్కించుకున్నారు.

గణేష్ నగర్ లో...

మైలార్ దేవులపల్లి డివిజన్ కాటేదాన్ గణేష్ నగర్ శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో కొలువు దిరిన గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.తొమ్మిదవ రోజుల పాటు భక్తుల నుంచి విశేష పూజలందుకున్న గణనాథుడిని భక్తుల కోలాహలం వద్ద నిమజ్జనం చేసారు.గణేష్ లడ్డూ వేలం పాటలో గణపతి లడ్డుని పద్మశాలిపురంకు చెందిన స్థానిక వ్యాపారి సంకూరి జయప్రకాష్ రూ.2.20 లక్షలకు వేలం పాటలో దక్కించుకున్నారు.ఈ లడ్డూ వేలం పాటలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పాల్గొని జయప్రకాష్ ను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచంలోనే ఎంత గొప్పవని మన సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేసే విధంగా ఉత్సవాలు నిర్వహించాలన్నారు.

కాటేదాన్ లో...

కాటేదాన్ హనుమాన్ దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని లడ్డూ వేలం వేయగా రూ.5.11 లక్షలకు స్థానిక వ్యాపారవేత అభిమన్యు బారిక్ లడ్డూను వేలంపాటలో దక్కించుకున్నారు.కాటేదాన్ గణేష్ నగర్ లో శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన విగ్నేశ్వరుని చేతిలోని తొమ్మిది రోజులు పూజలు అందుకున్న లడ్డు వేలం పాటలో రూ45.600 వేలకు స్థానికుడు తాటిపాముల శ్రీనివాస్ గౌడ్ పోటీపడి వేలం పాటలో సొంతం చేసుకున్నారు.

అత్తాపూర్ లో...

నగర ప్రాంతాలలో లడ్డు వేలం పాటలు ఊపందుకున్నాయి.ఇంకా రెండు రోజుల్లో గణేష్ ఉత్సవాలు ముగియనున్న క్రమంలో వేలం పాటల జోరు పెరిగింది.కొన్నిచోట్ల లక్షల రూపాయలు,కొన్ని ప్రాంతాల్లో వేల రూపాయల్లో గణేష్ లడ్డూ పలుకుతుంది.రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ లక్ష్మీరామ్ హారాన్ అపార్ట్మెంట్లో పూజలందుకున్న గణనాథుడి వద్ద ఉంచిన లడ్డూను వేలం పాటలో రూ.1.30 లక్షలకు పలికింది. అపార్ట్మెంట్ నివాసి గౌతమ్ రెడ్డి లడ్డూను వేలంపాటలో దక్కించుకున్నారు.

లక్ష్మీగూడ లో...

లక్ష్మీగూడ బస్తీలోని కృషి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండపంలో నెలకొల్పిన విగ్నేశ్వరుని లడ్డూ వేలం వేయగా రూ.85 వేలకు ఆడికే కౌశిక్ పోటీపడి దక్కించుకున్నారు.లక్ష్మీగూడ హనుమాన్ దేవాలయం ఆవరణలో శ్రీరామ భక్త భజన మండలి ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధుని లడ్డును రూ.3.05 లక్షలకు వేలంపాటలో లక్ష్మీగూడ రజక సంఘం కమిటీ పోటీపడి దక్కించుకున్నారు.

మైలార్ దేవులపల్లిలో...

మైలార్ దేవులపల్లి హనుమాన్ దేవాలయములో బలరామకృష్ణ భక్త భజనమండలి ఆధ్వర్యంలో నెలకొల్పిన భారీ వినాయకుడి వద్ద లడ్డూను వేలం వేయగా రూ.1.90 లక్షలకు తోకల అక్షిత్ రెడ్డి దక్కించుకున్నారు.

ఎమ్మెల్యే జిఎం ఆర్ తండ్రి స్వర్గీయ కృష్ణారెడ్డికి నివాళు లర్పించిన కొత్తకోట మండల కాంగ్రెస్ నాయకులు

కొత్తకోట, సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం) దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి తండ్రి స్వర్గీయ కృష్ణారెడ్డి దశదిన కార్యక్రమం ఎమ్మెల్యే జిఎంఆర్ స్వగ్రామం ధమాగ్నాపూర్ లో ఆదివారం జరిగింది. స్వర్గీయ కృష్ణారెడ్డి చిత్రపటానికి కొత్తకోట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పాంజలి ఘటించి ఎమ్మెల్యే జిఎంఆర్ కు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఎమ్మెల్యే జిఎంఆర్ కు ప్రగాఢ సంతాపం తెలిపిన వారిలో వనపర్తి రోడ్ మాజీ మార్కెట్ చైర్మన్ శాఖ బాల నారాయణ, మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి ,కానాయపల్లె కరుణాకర్ రెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి, యాదయ్య సాగర్, తదితరులు పాల్గొన్నారు.

స్వర్గీయ కృష్ణారెడ్డి కి నివాళులర్పించడానికి వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

బుద్వేల్ రజక సంఘం ఓంకార్ భజన మండలి గణనాదుని లడ్డును వేలం పాటలో 1.3 లక్షలకు సొంతం చేసుకున్న బన్సీలాల్ నగర్ కు చెందిన యాదయ్య

రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో లో ప్రతిష్టించిన వినాయకుని లడ్డును రూ.35 వేలకు వేలం పాటలో తీసుకున్న సి. ఆనంతయ్య, అరుణ దంపతులు

బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీ కి చెందిన వినాయకుని లడ్డును రూ.26,100 లకు వేలం పాటలో తీసుకున్న కాలనీ అధ్యక్షుడు ఎం. గోపాల్ రెడ్డి

బుద్వేల్‌లో వినాయకుల లడ్డులకు బలే డిమాండ్

బుద్వేల్, సెప్టెంబర్15(ప్రభాత ఉదయం): బుద్వేల్ రజక సంఘం ఓంకార్ భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని లడ్డును బన్సీలాల్ నగర్ కు చెందిన యాదయ్య 1,30,000కు వేలంపాటలో సొంతం చేసుకున్నారు. శ్రీ శివ సాయి కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డూను కాలనీ అధ్యక్షుడు ఎం. గోపాల్ రెడ్డి 26,100 కు వేలం పాటలో తీసుకున్నారు. రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్ డిపోలో ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డును రూ. 35 వేలకు కంట్రోలర్ గా పనిచేస్తున్న సి. ఆనంతయ్య, అరుణ దంపతులు వేలంపాటలో తీసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి

బుద్వేల్, సెప్టెంబర్15(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పీడీపీ చౌరస్తా నుంచి ఆరాంఘర్ చౌరస్తాకు బైక్ పై వెళ్తున్న ఓ వ్యక్తిని బొలెరో వాహనం ఆదివారం ఉదయం పిల్లర్ నెంబర్ 266 వద్ద ఢీకొట్టింది . ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న హసన్ నగర్ కు చెందిన మోసిన్ అనే యువకుడు అక్కడి కక్కడే దుర్మరణం చెందాడు. వెనకాల కూర్చున్న మరో యువకుడు గాయపడ్డాడు. కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ పోలీసులు బొలెరో వాహనం కేఏ 34 సి 9665ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మోసీన్

కోళ్ల పందాల స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు

పదిమందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
20 మంది పరార్
14 బైకులు 4 పందెం కోళ్ళు, 8 మొబైల్ ఫోన్లు , 13 నగదు స్వాధీనం

బిజినేపల్లి, సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం) బిజినేపల్లి పందెం కోళ్ల స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు చేశారు. ఆదివారం బిజినపల్లి మండలంలోని మంగనూరు గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో సుమారు 30 మంది కోళ్ల పందాలు ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు సిఐ కనకయ్య ఆధ్వర్యంలో టీం ఏర్పాటు చేసి ఈ మెరుపు దాడులు నిర్వహించామని నాగర్ కర్నూల్ డివిస్పి బుర్రి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ....ఈ టీంలో బిజినపల్లి ఎస్సై నాగ శేఖర్ రెడ్డి, తిమ్మాజిపేట ఎస్సై నాగేందర్ రెడ్డి, 20 మంది కానిస్టేబుల్ తోని దాడులు నిర్వహించామన్నారు.ఈ 30 మందిలో పది మందిని అదుపులోకి తీసుకొని రిమాండ్ పంపిస్తున్నట్లు పేర్కొన్నారు. మిగతా 20 మందిని విచారణ చేసి త్వరలో పట్టుకుంటామని వెల్లడించారు. ఈ పదిమంది నుంచి 14 బైకులు, 4 పందెం కోళ్ళు. 8 మొబైల్ ఫోన్స్, 13 వేల నగదు, స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. చేగుంట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఈ కోడిపందెం ఆర్గనైజ్ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. పేకాట,కోళ్ల పందెం ఆడుతున్నట్లు నీ వద్ద సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని జిల్లా ప్రజలకు సూచించారు.

నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని వద్ద వేలంపాటలో లడ్డు కైవసం చేసుకున్న నల్లింగ్ జగదీశ్వర్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన ఏర్పాటు చేసిన వినాయకుని మహా ప్రసాదం లడ్డూను వేలంపాట నిర్వహించారు.ఈ లడ్డును నల్లింగ్ జగదీశ్వర్ 1.43.000వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. లడ్డు కైవసం చేసుకున్న జగదీశ్వర్ ను శాలువాతో అసోసియేషన్ ప్రతినిధులు సన్మానించారు.

లడ్డు వేలంపాటలో కైవసం చేసుకున్న నల్లింగి జగదీశ్వర్

హైదర్ గూడ నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మహా ప్రసాదమైన లడ్డును నల్లింగ్ జగదీశ్వర్ రూ. 1.43.000 లకు వేలం పాట లో కైవసం చేసుకోవడం జరిగింది.

ప్రభుత్వ పాఠశాలకు రోటరీ క్లబ్, మానవియా డెవలప్మెంట్ ఫౌండేషన్ & ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తోడ్పాటు

పాఠశాలలో టాయిలెట్, వాటర్ సంపుల నిర్మాణానికి 10 లక్షల అందజేత

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం) రాజేంద్ర నగర్ లోని ప్రభత్వ ఉన్నత పాఠశాల కు రోటరీ క్లబ్ కృషి(రాజేంద్రనగర్), మానవియా డెవలప్మెంట్ ఫౌండేషన్ %ఉ% ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్(హైదరాబాద్), రోటరీ క్లబ్ (హైదరాబాద్ డెక్కన్) లు సంయుక్తంగా 10 లక్షల వ్యయంతో పాఠశాలలో బాలికలకు , బాలురకు విడివిడిగా 9 మరుగు దొడ్డలను (9), వాటర్ సంప్ (10వేల లీటలు), అసెంబ్లీ షెడ్ , 2000 లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించి మేనేజింగ్ డైరెక్టర్ జి. గౌరీశంకర్ చేతుల మీదుగా పాఠశాల యాజమాన్యానికి అందించారు. ఈ సందర్భంగా గౌరీ శంకర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్. రామ్ ప్రసాద్, డి. జీ, కె.శ్రీనివాస బాబు , అధ్యక్షులు, ఆర్ జగదీశ్వర్(సెక్రటరీ) జస్సి రోటరీ క్లబ్ డెక్కన్ ప్రిడెంట్, ఇతర ర్టోరియన్లు, హెడ్ మాస్టర్, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు .అధ్యా పకులు పాఠశాల హెడ్ మాస్టర్ , వరి యాజమాన్యం ఎంతో సంతోషాన్ని కలిగించదని చెప్తూ రాబోవు రోజుల్లో మరిన్ని వసతులైన గ్రిల్స్, దృశ్య శ్రావణ సామాగ్రిని బహుకరించాలని పాఠశాల ఉ పాధ్యాయులు, విద్యార్థులు కోరారు.

మీటింగ్ హాల్ షెడ్యూల్ ప్రారంభిస్తున్న సంస్థ ప్రతినిధులు

పాఠశాల ఆవరణలో నిర్మించిన టాయిలెట్స్ ను ప్రారంభిస్తున్న సంస్థ ప్రతినిధులు

రాజేంద్రనగర్ సర్కిల్‌లో భక్తీ శ్రద్ధలతో వినాయక నిమజ్జనోత్సవాలు

నవజ్యోతి యూత్ క్లబ్ వినాయక మండపం ఆవరణలో క్లబ్ సభ్యులు

నందనవనం అపార్ట్ మెంట్ వినాయక నిమజ్జన ఊరేగింపులో అపార్ట్ మెంట్ వాసులు

నిమజ్జన ఊరేగింపులో డుంబాల ఉమారెడ్డి

ప్రేమావతిపేట్‌లో వినాయకుని దర్శించుకున్న బీఆర్ఎస్ యువ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

గగన్ పహాడ్‌లో కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, శీలం తిరుపతి రెడ్డిలు

బుద్వేల్, సెప్టెంబర్15(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆదివారం వినాయక నిమజ్జనోత్సవాల ను మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని రాజేంద్రనగర్, అత్తాపూర్, మైలార్ దేవ్ పల్లి, శాస్త్రి పురం, సులేమాన్ నగర్ డివిజన్ లలో నవరాత్రులను పురస్కరించుకొని భక్తు లు వినాయకులను నిమజ్జనం చేశారు. వినాయకులను నిమజ్జనం చేసే రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ లోని పత్తికుంట, మైలార్ దేవ్ పల్లి పల్లె చెరువు, మీరాలం చెరువుల వద్ద కావలసిన ఏర్పాట్లన్నింటిని జీహెచ్ఎంసీ, విద్యుత్ , వాటర్ వర్క్స్ అదికారులు ఏర్పాట్లు చేశారు. రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్ పెక్టర్ లు క్యాస్ట్రో, వెంకట్రామిరెడ్డి, పి. నరేందర్ లతో పాటు పోలీసులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు చెరువుల వుల వద్ద కావలసిన సౌకర్యాలను అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయించారు.

పత్తికుంటలో నిమజ్జనాలు ఎక్కువ :

రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ సమీపంలో గల పత్తికుంట చెరువు మంచినీటి చెరువు కావడంతో భక్తులు తమ ప్రాంతాలలో ప్రతిష్టించిన వినాయకులను పెద్ద సంఖ్యలో పత్తికుంట కు తీసుకువచ్చి నిమజ్జనాలు చేశారు. పత్తికుంట హిమాయత్ సాగర్ రోడ్డు మార్గంలో ఉండడం, ఇక్కడ క్రేన్లు, లైటింగ్ వ్యవస్థ, పోలీస్ బందోబస్తు, గ్రేటర్ పాలిశుద్ధ్య సిబ్బంది అందరూ ఎక్కువ సంఖ్యలో అందుబాటులో ఉండడంతో పత్తికుంట చెరువుకు ఎక్కువగా భక్తులు వచ్చి గణనాధులను నిమజ్జనం చేశారు.

ఏర్పాట్లు చేసిన అధికారులు :

రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ పర్యవేక్షణలో వివిధ శాఖల అధికారులు నిమజ్జనాలు జరుగుతున్న చెరువుల వద్ద కావలసిన ఏర్పాట్లు అన్నింటిని చేయించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిప్యూటీ ఈ ఈ వి శ్రీనివాసులు దగ్గరుండి పాలిశుద్ధ్య నిర్వహణ పనులు చేయించారు. ఇంజినీరింగ్ విభాగం ఈఈ నరేందర్ గౌడ్, ఏ ఈ వెంకోబా తో పాటు పలువురు అధికారులు ఏర్పాట్లలలో నిమగ్నమయ్యారు .

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి తరపున :

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి తరపున కన్వీనర్ వై. శ్రీధర్, బొక్క బాల్ రెడ్డి, జి బాబురావు, ఈ వేణుగోపాల్ తో పాటు పాల్గొన్న పలువురు నాయకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో

స్వాగత వేదిక :

రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ వినాయక ఉత్సవ సమితి అధ్యక్షుడు ఈర్లపల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి నాగులపల్లి వెంకటేష్ ల ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి రాజేంద్రనగర్ మీదుగా హనుమాన్ నగర్ పత్తికుంటకు వెళ్లే వినాయకులకు, భక్తులకు స్వాగతం పలుకుతూ రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద స్వాగత వేదికను ఏర్పాటు చేశారు . బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీ లో ఏర్పాటు చేసిన గణనాథులు నిమజ్జనం భక్తులు అర్జున్ , ఎం గోపాల్ రెడ్డి , సి.ఇంద్రసేనారెడ్డి , షాబుద్దీన్, నరేష్ లు దగ్గరుండి నడిపించారు. గగన్ పహాడ్ లో ప్రతిష్టించిన గణనాధుని మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులు శీలం తిరుపతి రెడ్డితో కలిసి దర్శించుకున్నారు. ప్రేమవతి పేట్ లో ప్రతిష్టించిన గణనాధుని బీఆర్ఎస్ యువ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డిని ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రి కేటీఆర్

నాగం జనార్దన్ రెడ్డిని పరామర్శించిన కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం) బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగం జనార్దన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ఆర్ పరామర్శించారు.కొద్ది రోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడిన ఆయన చికిత్స అనంతరం కోలుకున్నారు. విషయం తెలుసుకున్న కేటీఆర్ గచ్చిబౌలిలోని నాగం జనార్దన్ రెడ్డి నివాసానికి చేరుకొని నాగంను పరామర్శించి,ఆయన ఆరోగ్యం గురించి వాకబు చేశారు.కేటీఆర్ వెంట పలువురు పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు. మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డిని పరామర్శించిన వారిలో మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, గువ్వల బాలరాజ్, బీగాల గణేష్ గుప్తా,

మాజీ మంత్రి నాగంను కౌగిలించుకుంటున్న మాజీ మంత్రి కేటీఆర్

ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళుతున్న ప్రణతికి సన్మానిస్తున్న స్థానికులు

ఉన్నత చదువులతోనే అసమానతలు తొలగుతాయి

జె.ఎస్.ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు సతీష్ రాజు

అట్టడుగు వర్గాలు పిల్లలను బాగా చదివించాలి

లండన్ వెళ్తున్న షైనీ ప్రణీత కి ఘన సన్మానం

కొత్తకోట, సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణంలోని 14వ వార్డుకు చెందిన బి.నిక్సన్- చంద్రకళ దంపతుల కుమార్తె బొబ్బిలి షైనీ ఉన్నత చదువుల నిమిత్తం ఈనెల 20వ తేదీన లండన్ వెళ్తున్నందున జే.ఎస్.ఆర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో షైనీ,తల్లిదండ్రులను అభినందిస్తూ అంబేద్కర్ చిత్రపటం అందించి శాలువాతో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జె.ఎస్.ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు సతీష్ రాజు,కర్ణ కుమార్, కాలనీ యువకులు సంపత్ కుమార్,రాజు,మంద ప్రశాంత్, నాగరాజు, శ్రీనివాసులు,రాజా, చలమయ్య, ప్రభాకర్,మేస్త్రి బాబు తదితరులు పాల్గొన్నారు.

లడ్డు నెత్తిన పెట్టు కున్న శ్యాం కుమార్ రెడ్డి దంపతులు

బండ్లగూడ భవాని కాలనీలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

భక్తిశ్రద్ధలతో పూజలు కొనసాగిస్తున్న కాలనీ సభ్యులు

5 లక్షల 50 వేలకు లడ్డు కైవసం చేసుకున్న కాలనీవాసి శ్యాం కుమార్ రెడ్డి

బండ్లగూడ, సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం) బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భవాని కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘ్నేశ్వరుడి ప్రతిమకు నవరాత్రి కార్యక్రమాలు కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. కాలనీలో ఉన్న ప్రతి ఒక్కరు సమిష్టిగా పూజలు నిర్వహిస్తూ విగ్నేశ్వరుడి ఆశీస్సులు తీసుకుంటున్నారు. రోజుకు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమాలు కొనసాగిస్తూ భక్తిశ్రద్ధలతో నిర్వహించటం స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్, ఉపాధ్యక్షులు శైలజ జ్ఞానేష్, ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి నగేష్ రెడ్డి, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి సిద్ధమైన ఎస్ జి ఆర్ టవర్స్ గణనాథుడు

గంగమ్మ ఒడిలోకి ఎస్ జి ఆర్ టవర్స్‌లో నెలకొల్పిన గణనాథుడు

దిల్‌సిఖ్‌నగర్, సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం) దిల్ సిఖ్ నగర్ కమలానగర్ లో గల ఎస్ జి ఆర్ టవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి ప్రతిమను గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఆర్ టవర్స్ అధ్యక్షులు రవిచారి, కార్యదర్శి సందీప్, కోశాధికారి నరేష్, సభ్యులు రామచంద్రరావు, పద్మనాభం, అనిల్ కుమార్, దయానంద్, రాజేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, విశ్వనాథ్, మల్లా రెడ్డి ఉమాసుందరి, హరిత, పద్మా, శ్రీ పదమ, లలిత, సుప్రియ, మేఘ, సరళ, సురేఖ, సాధన శ్రీజ,రిషిత, నవ్య, అభిరామ్ తేజ్, శ్రేష్ట, ఆరాధ్య , ద్విత తదితరులు పాల్గొన్నారు

ఆదర్శ కాలనీలో ఘనంగా వినాయకుడి పూజలు

ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం

శంషాబాద్,సెప్టెంబర్ 14(ప్రభాత ఉదయం) శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ఆదర్శ కాలనీ లొ ప్రతిష్టించిన వినాయకుడి విగ్రహం వద్ద ప్రతిరోజు వైభవంగా పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పూజా కార్యక్రమాలతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆదివారం ప్రత్యేక పూజ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవ కమిటీ నిర్వాహకుడు చదువుల రామస్వామి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిటీ సభ్యులు చదువుల రామస్వామి. నర్సింహా రెడ్డి. . మోహన్. దిలీప్. శ్రీకాంత్.తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గానికి లక్ష సభ్యత్వ నమోదు చేపట్టాలి

గద్వాల జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం కన్వీనర్ డికె. స్నిగ్ధా రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం)నియోజకవర్గానికి లక్ష సభ్యత్వ నమోదు చేపట్టాలని గద్వాల జిల్లా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం కన్వీనర్ డికె. స్నిగ్ధా రెడ్డి అన్నారు. ఆదివారం గద్వాల పట్టణం లోని డికె. బంగ్లా లో సభ్యత నమోదు కార్యక్రమం లో భాగంగా మండల మండలం అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, మోర్చాల నాయకుల సమావేశం సభ్యత్వ కో కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం కన్వీనర్ డికె. స్నిగ్ధా రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా డికె. స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ... దేశంలో భారతీయ జనతా పార్టీకి చాలా ఆదరణ పొందుతున్నది దేశంలో పార్టీకి స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకోవడానికి ప్రజలు ముందుకు వస్తున్నారన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని ప్రజాదరణ బిజెపి పార్టీకి ఉందన్నారు. పార్టీకి ఉన్నది. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎలాంటి అవినీతి లేకుండా దేశంలో అందరికీ సంక్షేమ పథకాలు చివరి వ్యక్తికి కూడా అందిస్తున్న వ్యక్తి నరేంద్ర మోడీ అని గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీకి మంచి ఆదరణ ఉన్నది మిగతా పార్టీలు మొదటనే కుటుంబం, కుటుంబ వారసులు తర్వాతనే ఏదైనా అనే ధోరణిలో ప్రజల్లోకి వెళ్తున్నారు. అది కేవలం వారి కుటుంబాలకు మాత్రమే లబ్ధి చేరేలా పాలన సాగిస్తున్నారు భారతీయ జనతా పార్టీకి చాలా చురుకుగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రజలు తీసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వండి దేశం కోసం దేశ భద్రత కోసం ధర్మం కోసం భారతీయ జనతా పార్టీ కుటుంబంలో సభ్యులుగా చేరండన్నారు. భవిష్యత్తులో ప్రతి కార్యకర్త ను ఒక నాయకుడిగా ఒక లీడర్ గా చేసే పార్టీ దేశంలో ఏదైనా ఉందంటే అది భారతీయ జనతా పార్టీకే సాధ్యం అన్నారు. దేశంలో ముచ్చటగా మూడోసారి ఎలాంటి అవినీతి లేకుండా దేశ ప్రగతి, అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న పార్టీ బిజెపి పార్టీ ప్రతి కార్యకర్త ప్రతి గ్రామంలో ఒక బూతులో 200 మంది సభ్యులను చేర్పించాలన్నారు. ప్రతి నాయకుడు దేశం కోసం మన వంతుగా సేవా కార్యక్రమం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి,బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవా దాస్, కౌన్సిలర్ త్యాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు రజక నరసింహ,కృష్ణం రాజు,మండల అధ్యక్షులు పాల్వాయి రాముడు, రాజేష్ అయ్యా హానిమి రెడ్డి, మరియు వివిధ మోర్చాలు శక్తి కేంద్ర ఇంచార్జ్ లు తదితరులు హాజరయ్యారు.

పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతున్న స్నిగ్ధా రెడ్డి

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.